ఎలక్షన్ సప్లిమెంటు

R.No.M 3152. Estd. 1930
LICENCE NO. 4.

# జమీన్ రైతు

ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు: నెల్లూరు గోపాలకృష్ణారెడ్డి, ఎం. ఏ. యల్ యల్. బి., ఎఫ్. ఆర్. ఇ. ఎస్.

| సంపుటం 19 సంచిక 38 | ఆదివారం—28-9-47—నెల్లూరు. | వెల 0-1-0 |
|---|---|---|

## కాంగ్రెసును గెలిపించండి



"కానసనరా కార్యక్రమం కాంగ్రెసుకు తప్పనిసరై పోయినది. ప్రజావిరోధులకు అందు తావుండదో జాతియోద్యమానికి కీడు చేకూరవచ్చు. అట్టి ప్రమాదం రాకుండా చూచుకొనుటకే కాంగ్రెసు ఎన్నికలలో పాల్గొంటున్నది.

మీరందరు కాంగ్రెసును బలపరచాలని నా ప్రార్థన."

మహాత్మాగాంధి.

# కాంగ్రెస్ అభ్యర్థులకే మీ ఓటు

## కాంగ్రెసుకు ఓటంటే స్వాతంత్ర్యానికి రహదారి



"కాంగ్రెసు కిచ్చిన ప్రతిఓటు భారతస్వాతంత్ర్యానికే. తెలుగు ఓటర్లందరు కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటు యిచ్చి కాంగ్రెసుకు అఖండవిజయం చేకూర్చగలరని విశ్వసిస్తున్నాము".

— జవహర్‌లాల్ నెహ్రూ.

భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యంపొంది, ప్రపంచ రాజ్యాలతో సమున్నతస్థానాన్ని పొందడానికి, దేశసమైక్యత అత్యావశ్యకం. ఈగురుతర బాధ్యతను నిర్వహించగలసంస్థ కాంగ్రెసుకంటె వేరొకటిలేదు కనుక, కాంగ్రెసు పనిచేయవలసిన ఆవశ్యకత యిప్పుడే అధికంగా వున్నది.

అంతేకాక, భారతదేశం రాజకీయంగాను, సాంఘికంగాను, ఆర్థికంగానుకూడా క్రమప్రకారం అభివృద్ధిచెందాలంటే, సుస్థిరప్రభుత్వాన్ని స్థాపించగలిగి ప్రజావిశ్వాసాన్ని చూరగొనగల బలిష్ఠమైన ఒక రాజకీయపక్షం కావాలి. ఈ విధులన్నిటినీ ఒక్క కాంగ్రెసు మాత్రమే నిర్వర్తించగలదు.

ఇనప్పటికి కాంగ్రెసును వ్యతిరేకిస్తాంటారు. కొందరు కాంగ్రెసువారుకు ఆక్షేపిస్తున్నారు. ఈ విషయాన్ని వారు బహిరంగంగా చెబుతున్నారుకూడా. కాంగ్రెసునిర్వహించే వుపయోగకరమైన కార్యక్రమము ఏదీలేదని, ఒకవేళవున్నా భవిష్యత్తులో కాంగ్రెసు ఆ కార్యక్రమాన్ని నిర్వహించలేదని వీరి అభిప్రాయం. కాంగ్రెసుసంస్థ చెప్పుకోదగినంతగా బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేసేవారికి పూర్తిగా సైరనం కాకపోయినా, వారిదే నేడు కాంగ్రెసులో ప్రాబల్యమని వీరికి దృఢవిశ్వాసం.

కాంగ్రెసుసంస్థను రద్దుపరచాలని వాదించేవారికో కాంగ్రెసుగోత్రులలో ప్రబలిన పదవీవ్యామోహానికి మూసలకొంది, ప్రజాహితవ్యవహారాలను కాంగ్రెసు

## కాంగ్రెస్ యికనెందుకు అనేవారికి కాంగ్రెస్ కార్యదర్శి శంకరరావ్ దేవ్ జవాబు.

రక్షించలేదని తీర్మానించుకొన్నవారుకూడా కొందరు వున్నమాట వాస్తవం. అందువల్ల తీవ్రవంపక్షాలవారి లాంటి నూతన రాజకీయపక్షాలు రంగంలోకి రావాలని వారు భావిస్తున్నారు.

కాలగతిని అనుసరించి పరిణామం చెందగలసత్తా వున్నట్లు కాంగ్రెసునిరూపించింది. చరిత్రాత్మకమైన నూతన బాధ్యతలను కాంగ్రెసు ఇప్పుడు స్వీకరించాలి. ఈ గురుతరబాధ్యతలను స్వీకరించడానికి తగినరీతిగా కాంగ్రెసు పరిణామంచెందకపోతే, మనం సర్వనాశనానికి పాల్పడవలసివస్తుంది. ప్రజాభక్తి విశ్వాసాలను చూరగొనగలిగిన సంస్థ కాంగ్రెసు మినహా వేరొకటిలేదు.

మన ఆశయంలో అర్ధభాగమే సిద్ధించింది. కనుక మనం బాహ్యనిర్బంధాలను తొలగించి వేయడమే కాక, సామాన్యమానవుని జీవితాన్ని సుఖవంతంచేయడానికి మనం సాధించిన స్వాతంత్ర్యాన్ని వినియోగించాలి. ఈ నిర్మాణాత్మక ప్రయత్నం మనకు క్రొత్తకాదు. అహింసాసిద్ధాంతంపై నిర్మితమైన మన విప్లవోద్యమం చరిత్రలో అద్వితీయం. మనది నిర్మాణాత్మకమైన విప్లవం. మన స్వాతంత్ర్యాశయం నానాటికే సుస్పష్టంకావడమేకాక, ఆర్థిక సాంఘికవిషయాలలో ప్రతిఫలిస్తున్నదికూడా.

### రాజకీయ ప్రజాస్వామ్యం

రాజకీయ ప్రజాస్వామ్యానికి కాంగ్రెసు కట్టుబడి వున్నది. మన స్వరాజ్యం ప్రజాస్వామికంగానే వుంటుంది. పరిపాలన ప్రజలకే చెందుతుంది. ప్రజల కొరకు ప్రజలే పరిపాలిస్తారు. అందువల్ల, గాంధీయుత, ప్రజాస్వామిక విధానాలద్వారా (సమ్మెలు, సత్యాగ్రహంతోసహా) భారతదేశంలో సోషలిస్టు డెమాక్రసీని స్థాపించి నిర్వహించాలి. ఈ నూతన వ్యవస్థలో అధికారం పూర్తిగా ప్రజలకే చెందుతుంది. భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యం పొందడానికి, భారతదేశం సమైక్యంగా వుండడం అత్యావశ్యకమని కాంగ్రెసు విశ్వసిస్తున్నది. ఇరుపక్షాలకు చెందిన ప్రజాస్వామ్యం వాంఛించినపుడే, వేరుపడిపోయిన ప్రాంతాలు తిరిగి ఐక్యంకాగలవు అనునది కాంగ్రెస్ ఆశయం.

### ఆర్థిక సమానత్వం

ఆర్థిక సమానత్వంపైన నిర్మితమైనప్పుడు కాని ప్రజాస్వామ్యం యదార్థంకాదు. ప్రస్తుతసంఘంలో ఆర్థికంగా ఎంతో అసమానత్వం కనబడుతున్నది. ఈ అసమానత్వాన్ని తొలగించవలసివున్నది. అదే విధంగా, పరిశ్రమల వికేంద్రీకరణకూడా జరగాలి. పరిశ్రమలను వికేంద్రీకరణ చేయాలని చాటడమే ఆర్థిక రంగంలో కాంగ్రెస్ నిర్వర్తించే కార్యక్రమం. ఆ దేవిధానంపై జాతీయ పునర్నిర్మాణం జరపడానికే గాంధీజీ నాయకత్వంక్రింద కాంగ్రెస్ ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని యేర్పరచింది.

### వినియోగానికే ఉత్పత్తి

కోటికేవిధానానికి వ్యక్తిచెప్పుటానికి, వినిమయంలో అయినా కొన్ని ప్రత్యేకవర్గాలవారికే పర్యాధికారాలు. అవకాశాలు వుంతకుంటా చేయడానికి, కాంగ్రెస్ ఒకిస్తున్నది. లాభాంకొరకు కాక, కేవలం వినియోగానికే వుత్పత్తిచేయాలి.

రైతుకు, ప్రభుత్వానికి మధ్యనున్న వ్యక్తులను తొలగించివేయడానికి కాంగ్రెస్ కంకణం కట్టుకున్నది. పరిశ్రమల వికేంద్రీకరణ విధానాన్నే మన వ్యవసాయంగూడా అనుసరించాలి. ఈ విధానంప్రకారం భూమిమీద రైతుకే అధికారం వుంటుంది. కాని, భూమి చిన్నచిన్న విభాగాలుగా చెల్లాచెదరు కాకుండా, భూస్వామి అయిన ప్రతిరైతుకు కొన్ని ఎకరాలకు తక్కువ వుండకూడదని శాసనం చేయబడుతుంది.

సాంఘిక సమానత్వంతో, అందరకు న్యాయం కలుగగల నూతన వ్యవస్థను నిర్మించడమే కాంగ్రెస్ ఆశయం. ఆ వ్యవస్థలో హెచ్చు తగ్గులుండవు. ప్రత్యేక సౌకర్యాలు అనుభవించేవారికి స్థానం వుండదు. అన్యాకారణంగా ఎవరికీ గౌరవ ప్రతిపత్తులు కలి

—కొరవ 4 వ పేజీలో

## ★ ఢంకా బజావో! ★

ఢంకా కొట్టరా తమ్ముడా — విజయ
ఢంకా గొట్టరా తమ్ముడా!



ఇతరపక్షాలన్నీ
యిరగబడిపోయినాయి
కాంగ్రెస్ ఒక్కటే
ఘనముగానిల్చింది
స్వాతంత్ర్య అమృతపు
స్వామ్యమ్ము తెచ్చింది
కూలీలు రైతులు
కూడబలుకుకోని
హిందువులుముస్లిములు
పొందుగాచేరుకొని
హెచ్చుతక్కువలేలా
లేక ఏకమై
తెచ్చినఅమృతంబు
తియ్యనిరుచులతో
పంచుకొనిత్రాగుటే
పరమధర్మముగదా
అంతదాకా కాంగ్రె
సనుపక్షముండాలె
లేకుంటె మందగులు
లాక్కొనిపోతారు

కట్టుబాటులేక — క్రమశిక్షణలేక
పొడుగుచేతులవారు — పడిచికూర్చుంటారు
చక్కనినా దేశము — చిక్కిపోతావయ్య
తెచ్చినఅమృతంబు — తికమకైపోతాది
కావునకాంగ్రెసు — గట్టిగానిలవాలె
ఇతరపక్షాలిందు — మేకమైపోవాలె
స్వార్థపరులకుతావు — పచ్చినాలేదంటు
ఢంకాగొట్టరా తమ్ముడా — విజయ
ఢంకాగొట్టరా తమ్ముడా!

కష్టమైనా కూడా నిశ్చింతగానే వుంటున్నారు. ఇక ఏమవుతుందో వేచి చూడవలసిందే.

అయితే యిక్కడ రెండు తలకాయల పాములున్నాయి. జాగ్రత!

వీరిద్దరూ పాతకాంగ్రెసు వాదులు కాంగ్రెస్ అభ్యర్థిగా విలిపారు. వీరి విజయమూలు గంగల వ్యక్తిని యిదివరకే అయింది. కొల్లి సుబ్బారెడ్డిగారి భార్య రామమ్మగారు యీమెతో స్వతంత్రాభ్యర్థిగా పోటీ చేస్తున్నది. పాపం ఆమె ఎవరెన్ని వుద్దేశించిన తమ తల్లివంటివారి కామమ్మమ్మ నిశ్చయం న్యాయమేగదా! గెలిచినా యిద్దరు ఒక ఇంటిలో మునిసిపల్ ఆఫీసుకు పోయి రావడానికి సౌకర్యంగా వుంటుంది. కాని యింతకూ వీరిద్దరూ కాంగ్రెసు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారు. ఏదో తమ ఇల్లు ముంగిటే పాములు మూగవాలని వీరి ఆశ. కాని పాములు మూగవు, బెల్లంతింటవి. చివరకు కట్టి గూడా పోతవి. అంతే.

## 23-వ వార్డు

23-వ వార్డుకు కాంగ్రెసు తరఫున కొల్లి సుబ్బారెడ్డిగారు పోటీ చేశారు. పాపం మునిసిపాలిటీ యీ రెడ్డి కెందుకు కిష్టం. అసలు తాను వేచించలేని యీ రెండవ దాన్ని చేయడం ఎందుకు వచ్చిందయ్యా!

## 24-వార్డు

కాంగ్రెస్ పక్షాన కృష్ణయ్యతో అనందరావు పోటీ చేస్తున్నారు. గుంటూరు మోతాదులో ఉండగా ఉండగా వేస్తే ఉండనున్న కాంగ్రెస్ గెలిచేనా? యీ విషయం "కాంగ్రెసు వారికి" శేషావతారం ఏమిచెప్పుతుందో?

## అవినీతికరమైన వ్రాత

...

# ఎలక్షన్ ప్రచారం

మొన్నరాత్రి స్టోన్‌హౌస్‌పేట హరిజనపాఠశాలవద్ద పైడా సుబ్బరామయ్య పార్టీవారి కొరకు ప్రచారం చేస్తున్న వారిలోని ఒక వ్యక్తి పెనుదోలు మున్నయ్య మీద చప్పు చేసినారట. యిది దౌర్జన్యం అనిపించుకోదు కాబోలు! ఎలక్షన్ ప్రచారాల్లో యిట్టి అవినీతి కార్యాలు జరక్కుండా కాపాడడం అవసరమైనదికదా? • • •

26 రాత్రి వప్పుంపేట సభలో పైడా, వెలిశెట్టి ప్రభృతులు ఉపన్యసించడం జరిగింది. దానిలో దేశ నాయకులను తిట్టడం, హిందూమహాసభను పొగడడం ప్రధానవిషయాలు. స్వరాజ్య ప్రభుత్వాన్ని నాయకులు లేనిపార్టీ అని తిట్టడంకూడా ఎలక్షన్ ప్రచార భాగం కాకపోవచ్చును. ప్రకాశం పంతులుగారు ప్రకాశం...



"...ఎట్టకేలకు స్వరాజ్యం వచ్చినది. భారతదేశమునకు ఉద్యమం కాంగ్రెస్ ...

—ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు

17 వ వార్డులో యున్నట్టి సి. వి. నరసింహం స్వతంత్ర అభ్యర్థి అని చెప్తూవుండి 27 సాయంత్రానికే అకస్మాత్తుగా హిందూ అభ్యర్థిగా ప్రచారం సాగించారు. యీ విధంగా దినానికి ఒక్కొక్క మారి వీరి ప్రచారం. కేవలం హిందువులు వున్నచోట్ల హిందూ మహాసభ సభ్యులమని, ముస్లిం ఓటర్లున్నచోట్ల స్వతంత్రులని రంగులు మారుస్తున్నారు.

• • •

కాంగ్రెస్ 1937 ఎన్నికలలో గాని, 1946 ఎన్నికలలో గాని ...

# ఎ.సి. సుబ్బారెడ్డి కొట్టించినాడా?

గత నెల 14 తేది ఎవరో దుండగులు రామయ్యగారిని కొట్టినారట. ఆ దౌర్జన్యాన్ని అందరు గర్హించారు. రామయ్య వారి పక్షంవారు మాత్రం ఎ. సి. సుబ్బారెడ్డి కొట్టించాడని, ముదుమూరి వెంకురెడ్డి కొట్టినాడని ప్రచారం చేస్తున్నారు. అసలైతే యీ దౌర్జన్యం జరిగిన వెంటనే సర్కిల్ యిన్స్పెక్టరు వచ్చి రామయ్య నడిగినప్పుడు ఎవ్వరు కొట్టారో చెప్పలేనని చెప్పాడట. ఆ సందర్భంలో అందరువున్నారు ఏమిటంటే, ఎవరో తెలియని వ్యక్తి కొట్టిపోయినాడని మాత్రమే. నేను విచారించగా తాను కొట్టినాడని చెప్పే ముదుమూరి వెంకురెడ్డి ఆ సమయంలో ...

—సత్యవాది

## కాంగ్రెస్‌కే వోట్లు

...

—కొరవ బ్రహ్మ చెట్టి

యూనాని ఔషధము: * ...

## ఆరోగ్య లేహ్యము

ప్రతి గృహము నందుండదగిన సంజీవిని.

20 కులముల డబ్బి రు 2—0—0 లు

బాబిలక్ ఫార్మసి — సుబేదారుపేట - నెల్లూరు

